ఈనాడు
epaper.eenadu.net

# మెట్రో స్వాధీనానికి వేగంగా అడుగులు



- నిర్వహణకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ నియామకం
- ఛైర్మన్‌గా సీఎస్ రామకృష్ణారావు.. ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్ మొదటి దశ స్వాధీన ప్రక్రియలో ప్రభుత్వం వేగం పెంచింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలోని(పీపీపీ) మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం హస్తగతం చేసుకునేందుకు చకచకా నిర్ణయాలు తీసుకుంటోంది. ఎల్ అండ్‌టీ మెట్రోరైలు(హైదరాబాద్) లిమిటెడ్‌కు చెందిన వందశాతం ఈక్విటీ వాటాల కొనుగోలు అనంతరం ఎల్అండ్‌టీ ఎంఆర్‌హెచ్ఎల్ బోర్డు నిర్వహణ కోసం ప్రభుత్వం కీలక అధికారులను నామినేట్ చేసింది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ శనివారం ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. బోర్డు డైరెక్టర్ల నియామకంతో పాటు నిబంధనల ప్రకారం నామినీ షేర్ హోల్డర్లకు షేర్ల కేటాయింపు ప్రక్రియను కూడా ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎల్అండ్‌టీ మెట్రో రైలు(హైదరాబాద్) లిమిటెడ్‌లోని వందశాతం ఈక్విటీ వాటాను రూ.15 వేల కోట్లు వెచ్చించి (అప్పులతో కలిపి) స్వాధీనం చేసుకోవాలని హైదరాబాద్ మెట్రోరైలు లిమిటెడ్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ లావాదేవీకి ఈ నెల 30 గడువుగా నిర్ణయించింది. స్వాధీనం అనంతరం ఎల్అండ్‌టీ ఎంఆర్‌హెచ్ఎల్ బోర్డుకు డైరెక్టర్ల నియామకం, నామినీ షేర్ హోల్డర్లకు వాటాల కేటాయింపు కోసం హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ప్రభుత్వానికి ...మిగతా 13లో

Date : 26/04/2026 EditionName : GREATER HYDERABAD PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# మెట్రో స్వాధీనానికి వేగంగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదనలు పంపారు. క్షుణ్ణంగా పరిశీలించిన మీదట.. ప్రభుత్వం వాటాల కొనుగోలు అనంతరం మెట్రోరైలు నిర్వహణకు కొత్త బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌ను నామినేట్ చేసింది. ఛైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉండనున్నారు. ఎల్‌అండ్‌టీ ఎంఆర్‌హెచ్‌ఎల్‌లో వాటాల పంపిణీని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వం కూడా ఒక నామినీ షేర్‌హోల్డర్‌గా ఉండనుంది. ఛైర్మన్, ఎండీ, నలుగురు డైరెక్టర్లు, తెలంగాణ ప్రభుత్వానికి నామమాత్రంగా ఒక్కో షేరు కేటాయించగా, మిగిలిన షేర్లను హెచ్‌ఎంఆర్‌ఎల్ కలిగి ఉంటుందని పేర్కొంది. దీనికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీని ప్రభుత్వం ఆదేశించింది.

## డైరెక్టర్లుగా కీలక అధికారులు..

బోర్డులో ఛైర్మన్, ఎండీ కాకుండా ఎనిమిది మంది డైరెక్టర్లు ఉంటారు. ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్(హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ), డైరెక్టర్లుగా జయేశ్ రంజన్(ఎంఏయూడీ), వికాస్ రాజ్(ఆర్‌అండ్‌బీ), సందీప్‌కుమార్ సుల్తానియా(ఆర్థికశాఖ), బి.శివధర్‌రెడ్డి (డీజీపీ), సర్ఫరాజ్ అహ్మద్ (హెచ్‌ఎండీఏ కమిషనర్), కె.అశోక్‌రెడ్డి (జలమండలి ఎండీ), జితేశ్ వీ పాటిల్ (ఎస్పీడీసీఎల్ సీఎండీ), శివేంద్ర ప్రతాప్ (హెచ్‌ఎంఆర్‌ఎల్ జేఎండీ)లను ప్రభుత్వం నియమించింది.

Date : 26/04/2026 EditionName : GREATER HYDERABAD PageNo :